18వ
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,27 సెప్టెంబర్ 2024


# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

### - ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** పోలవరం నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కోరారు. గురువారం ఆయన ప్రకటనలో పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, కరాటం రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో ఉన్న పలుసమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నియోజకవర్గానికి సంబందించిన నిధులను మంజూరుచేస్తానని అని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు.

### జిల్లా కలెక్టర్‌ను కలిసిన

# శాసనసభ్యులు బొలిశెట్టి



**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరం కలెక్టరేట్ ఛాంబర్ నందు గురువారం తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి కలిశారు. ఈసందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలుఅభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. ప్రధానంగా ఎర్ర కాలువ వరదలకు ప్రతి ఏడాది వేలాది ఎకరాలు వరి పంట ముంపు గురవుతుందని,దీనికి శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని కోరడం జరిగింది.

# వ్యవసాయానికి ఊతమిచ్చేలా బ్యాంకర్లు కృషి

### - రూ.18,256 కోట్లతో వార్షిక రుణప్రణాళిక విడుదల చేసిన మంత్రి




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో వ్యవసాయానికి మరింత ఊతమిచ్చేలా బ్యాంకర్లు పనిచేయాలని రాష్ట్రగృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి బ్యాంకర్లకు సూచించారు.స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపుహాలులో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2024-25 సంవత్సరం రూ.18,256కోట్లతో వార్షిక రుణ ప్రణాళికను మంత్రి విడుదల చేశారు.ఈసందర్భంగామంత్రి పార్థసారథి మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా 2వేల కోట్ల రూపాయల అధికంగా ప్రస్తుత ఆర్ధిక సంవత్సరం వార్షిక రుణప్రణాళికను రూపొందించడంపై బ్యాంకర్లను మంత్రి అభినందించారు.ఇదే సందర్భంలో కౌలు రైతులకు,చిరు వ్యాపారులకు, యువతకు సంబందించి రుణ వితరణ మరింత మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు.టిడ్కో ఇళ్ల నిర్మాణాలు ఇంకా పూర్తికాని దృష్ట్యా లబ్ధిదారులకు రుణాలు చెల్లించాల్సిందిగా నోటీసులు ఇవ్వడం తగదని, ఈ విషయంలో వారిపై ఒత్తిడి తేవద్దని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ వర్షాలు, వరదల మూలంగా పంటలకు అవసరమైన సస్యరక్షణ, ఎరువుల కొనుగోలు కోసం రైతులకు ఈసమయంలో రుణ సౌకర్యం అవసరమవుతుందన్నారు.రైతులకు ప్రస్తుతంరుణాలుమంజూరుచేస్తే,వారినిఎంతో ఆదుకున్న వాళ్ళం అవుతామని అన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) విద్యార్థుల ఉన్నత విద్య కోసం మంజూరు చేసే విద్యా రుణాల మంజూరుకు నిర్దేశించిన పరిమితిలో మంజూరు చేసే రుణాలకు సానుకూలంగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్బీఐ ఎల్డివో పి.ఎం.పూర్ణిమ,లీడ్‌బ్యాంకు రీజినల్ హెడ్ నాంపల్లి శ్రీనివాస్, డిఆర్డిఏ ఆర్. విజయరాజు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి హబీబ్ భాషా, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం ఆదిశేషు,ఉద్యానవనాలు శాఖ డిడి రామ్మోహన్,మత్స్యశాఖజేడీనాగలింగాచారి,బి.సి., కార్పొరేషన్ ఈడీ ఎన్.పుష్పలత, జిల్లా మైనారిటీస్ అధికారి కృపావరం, సెరీకల్చర్ డిడి శ్రీవాణి, ఎల్డిఎం డి.నీలాద్రి, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రభుత్వం

### - ఇది మంచి ప్రభుత్వంలో మంత్రి డాక్టర్ 'నిమ్మల'




**యలమంచిలి,మేజర్‌న్యూస్ :** మండలం కొంతేరు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నిరు పేద ప్రజల కంట కన్నీరు తుడిచేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, కూటమి ప్రభుత్వ వంద రోజుల పూర్తయిన సందర్భంగా ప్రజల దగ్గరికి వెళ్ళినప్పుడు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.అధికారులు, నేతలు వచ్చి ఇది మంచి ప్రభుత్వం అని చెప్పడం కాదని సాక్షాత్తు గ్రామ ప్రజలే ఇది మంచి ప్రభుత్వం అని మెచ్చుకుంటున్నారని ఇది మంచి శుభ పరిణామం అన్నారు.ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు విశ్వసించారు కాబట్టే భారీ సంఖ్యలో కార్యక్రమానికి బ్రహ్మరథం పట్టారని మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. ఇంకా అమలు చెయ్యవలసిన కార్యక్రమాలు దశలు వారీగా చేస్తామని మంత్రి అన్నారు. ప్రజల్లో వెలుగులు నింపేందుకు దీపావళి రోజు నుండే ఉచిత గ్యాసు సిలిండర్లు అందజేస్తామన్నారు.6 మందికి సాముహిక సీమంతాలు చేసి, చీర, గాజులు, పసుపు, కుంకుమ, తదితర వాటిని అందించి గర్భిణీ స్త్రీలను మంత్రి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి.వెంకట రమణ, తహశీల్దారు బాజీ సత్యనారాయణ, యంపిడివో యన్.ప్రేమా అన్విత, మండల వివిధ శాఖలు అధికారులు, నాయకులు జీవి, పెచ్చెట్టి బాబు,ఉన్నమట్ల కబర్ధి, మామిడిశెట్టి పెద్దిరాజు, బొప్పన హరి కిషోర్, కొడవటి వరబాబు, బోణం నాని,కడలి గోపాల రావు, తాళ్ళ నాగ రాజు, మాత రత్నంరాజు, పాలవలస తులసీ రావు, పీతల శ్రీనివాసు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, రైతులు,ప్రజలు, మహిళలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు,



# వందరోజుల్లో కూటమి సుపరిపాలన

### : ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** వందరోజుల కూటమి సుపరిపాలనలో ప్రజాసంక్షేమ యజ్ఞం నిరాటంకంగా కొనసాగిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలన పోయి, రామరాజ్యం వచ్చిందనే ఆనందం ప్రజల నుండే వ్యక్తమవుతోందని, దీంతో ఇది మంచి ప్రభుత్వమని కూటమి ప్రభుత్వ పాలనను ప్రజలే ప్రస్తుతిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఏలూరులో ఇది మంచి ప్రభుత్వం ప్రజావేదిక ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే చంటి ముఖ్య అతిధిగా పాల్గొని, ప్రజలతో మమేకమవుతూ నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం వందరోజుల పాలన పూర్తైన సందర్భంగా నిర్వహిస్తున్న మంచి ప్రభుత్వం కార్యక్రమం ఏలూరు నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో కొనసాగుతోంది. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్ళి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఉద్దేశాన్ని వివరిస్తున్నారు. గురువారం ఏలూరు 2వ డివిజన్ భూలోకమ్మ తల్లి గుడివద్ద నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ నూర్జహాన్‌లకు ప్రజలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు ఎస్.కె మీరా, టీడీపీ నగర అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, జనసేన అధ్యక్షులు నగిరెడ్డి కాశీనరేష్, రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు, మాజీడిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం, నాయకులు ఉప్పాల జగదీష్ బాబు ఎస్ఎంఆర్ పెదబాబు, బొద్దాని శ్రీనివాస్, ఎంఆర్డీ బలరాం, కార్పొరేటర్ జున్నూరు కనక నరసింహారావు, మేకల సీతారామయ్య, భావిశెట్టి నందకుమార్, నిమ్మల శ్రీనివాసరావు, నాగులపల్లి గంగాధరరావు, సంకబత్తుల నాగరాజు, గుండు శివాజీ, లంకలపల్లి సతీష్, వెంపల అనిల్, వాళ్ళ శ్రీనివాసరావు, పప్పు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే నాయకర్




**మొగల్తూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజులు పూర్తయిన సందర్భంగా, గురువారం మొగల్తూరు మండలం, కోమటితిప్ప గ్రామంలో, జనసేనపార్టీ మొగల్తూరు మండల జనసేనపార్టీ అధ్యక్షులు కొల్లాటి గోపీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే నాయకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కోమటితిప్ప గ్రామ సర్పంచ్ పులపర్తి సూర్యనారాయణ గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన గ్రామమని, కనుక కోమటితిప్ప గ్రామంలో విద్యుత్ లైన్ల మరమ్మత్తులు చేపట్టాలని, రోడ్లు, వంతెన, డ్రైనేజి నిర్మాణాలను చేపట్టిగ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. మొగల్తూరు జనసేన పార్టీ అధ్యక్షులు కొల్లాటి గోపీకృష్ణ మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వరదల సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ విజయవాడ వరద బాధితులకు సుమారు 20 లక్షల రూపాయలతో చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గడిచిన ఐదు సంవత్సరాలు చీకటి రోజులని ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ప్రభుత్వానికి పట్టం కట్టారని ప్రజల నమ్మకాన్ని నెలబెట్టుకుంటూఎన్నికలలో ఇచ్చిన హామీలను నరవేర్చే క్రమంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెగా డిఎస్‌సిపై తొలిసంతకం చేశారని అన్నారు. పెన్షన్లను నాలుగు వేలకు పెంచి అవ్వా,తాతలకు ఆసరాగా నిలిచారనిఅన్నారు.కోమటితిప్ప గ్రామంలో నీటి సమస్యకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని, రోడ్లు, డ్రైన్లు నిర్మించి గ్రామ ప్రజల కష్టాలను తీర్చే బాధ్యతను తాను తీసుకుంటానని ఎమ్మెల్యే నాయకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మొగల్తూరు ఎం.పి.డి.ఒ త్రిసూలపాణి,దొడ్డ బాబ్జి, సుందర సత్తిబాబు, నిప్పులేటి తారక రామారావు, వలవల నాని, ఉప్పులూరి రాంబాబు, మేడిది ప్రభాకర్, గుబ్బల మార్రాజు, సుందర రాంబాబు, తిరుమాని ప్రసాద్, దనమూర్తి, ఎస్.ఎం.ఆర్,కొల్లాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కారు ప్రమాదంలో ఒకరి మృతి

### - ఇరువురికి గాయాలు




**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం రేలంగి చిత్ర మందిరం వద్ద గత రాత్రి జరిగిన రహదారి ప్రమాదంలో వేగంగా కారు ఢీకొని ఒకరు మరణించగా ఇరువురికి గాయాలు తగిలి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిడమర్రు మండలం భువనపల్లికి చెందిన దర్శి పోము వినయ్ బాబు షిఫ్ట్ డిజైర్ కార్ లో రాజమండ్రి రైల్వేస్టేషన్‌లో బంధువులను దింపి తిరిగి భువనపల్లి వెళ్లే క్రమంలో నిద్రమత్తులో జరిగిన ప్రమాదంలో రేలంగి చిత్ర మందిరం సెంటర్లో ఆర్చిని ఢీకొనడంతో కరణం దుర్గారావు అనే ఆటో డ్రైవరు మరణించాడు. ఈ సంఘటనలో ఎడ్ల నాగేశ్వరరావు మజ్జి దుర్గాప్రసాదుకు గాయాలైఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.సమాచారం తెలుసుకున్న పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

# 10 తరాలు గుర్తుంచుకునే పనులు చేయాలి

### లజీవన్ మిషన్ పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బొలిశెట్టి



**పెంటపాడు,మేజర్‌న్యూస్ :** మనంచేసే పని పదితరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పెంటపాడు మండలంలోని యానాలపల్లి, ఉమామహేశ్వరం గ్రామాల్లో గురువారం ఆయన ఒక్కో గ్రామానికి రూ.99 లక్షల చొప్పున నిధులతో పైపులైన్ల పనులకు ఆయన భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఐదేళ్లపాటు నిర్వీర్యమైన గ్రామపంచాయతీలు,సర్పంచులకు కూటమి ప్రభుత్వం పునర్ జీవం అందించిందన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా చూసేందుకు మిమ్మల్ని గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునే బాధ్యత సర్పంచులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు డి ఇ సర్వేశ్వరరావ్, సర్పంచ్ గోక ఛాయాదేవి, ఉమామహేశ్వరం ఉమ్మడి నాయకులు, ప్రభుత్వ అధికారులు, జనసేన నాయకులు పుల్లా బాబి, పాలూరు వెంకటేశ్వరరావు, పైబోయిన వెంకటరామయ్య, గుండుమోగుల సురేష్, మద్దాల మణికుమార్, అడబాల మురళి, గట్టి నాని, అడ్డగర్ల సూరి, బయనపాలెపు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

### ముదునూరిని సత్కరించిన

# 'గూడెం' వైసీపీ నేతలు



**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్:** మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమగోదావరి జిల్లా వైఎస్సార్సీపీ నూతన అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజును తాడేపల్లిగూడెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు గురువారం సత్కరించారు. ఇటీవల ప్రసాదరాజును వైసీపీ జిల్లా అధ్యక్షులుగా ఆపార్టీఅధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించిన సంగతితెలిసిందే. నర్సాపురం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ముదునూరి ప్రసాదరాజును మర్యాదపూర్వకంగా కలసి సత్కరించారు. పార్టీ పట్ల అంకితభావం, విధేయత కలిగిన వ్యక్తిని జిల్లా అధ్యక్షులుగా నియమించటం పార్టీ మరింత అభివృద్ధి అవుతుందని వారన్నారు.మరింతఉన్నతస్థాయికిఆయనఎదగాలని తాడేపల్లిగూడెం వైసీపీ నేతలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చెన్నా జనార్ధనరావు, కర్రి భాస్కరరావు,ముప్పిడి సంపత్ కుమార్, కొలుకులూరి ధర్మరాజు,బండారునాగు, కైగాలశ్రీనివాస్,గుండుబోగుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## దర్భరేవు ఇంజనీరింగ్ అసిస్టెంట్ సస్పెండ్



**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోనిదర్భరేవు గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మిస్తున్న గృహ నిర్మాణాలకు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఇళ్లకు చెల్లింపులు జరిగాయని ఆ గ్రామస్తులు నుండి "మీకోసం" కార్యక్రమంలో ఫిర్యాదుచేశారు.దీనిపైవిచారణ అనంతరంవాస్తవమే అనినివేదికఅందడంతో దర్భరేవు ఇంజనీరింగ్ అసిస్టెంట్ కొల్లాటి లీలా కృష్ణను సెప్టెంబర్ 26న విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉత్తర్వులు జారీ చేశారు.

# ఆశ వర్కర్‌ను విధుల్లోకి తీసుకోవాలి






**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గండిగూడెంలో పనిచేస్తున్న ఆశ వర్కర్ లక్ష్మి మంగనువిధుల నుంచి తొలగించారని తెలుసుకున్న ఆశ వర్కర్స్ యూనియన్ సభ్యులు గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆశ యూనియన్ సభ్యులు విజయలక్ష్మి వనిత జ్యోతి తదితరులుమాట్లాడుతూ ఎటువంటి తప్పు లేకుండా ఆశ వర్కర్ ను తొలగించడం అన్యాయమని వెంటనే ఆమెను విల్లులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీని వెనక రాజకీయ కుట్ర ఉందన్నారు .అనంతరం బాధితురాలు లక్ష్మీమంగ మాట్లాడుతూ గత పది సంవత్సరములుగా ఆశ కార్యకర్తగా పనిచేస్తున్నానని అన్నారు.విధులనుసక్కగా నిర్వహిస్తున్నానని తెలిపారు. కొంతమంది గిట్టనివారు తనపై సరిగ్గా పనిచేయట్లేదనీ ఫిర్యాదు చేశారని, దీంతో అదే గ్రామంలో చాలామంది నేను బాగా పని చేస్తున్నానని వినతిపత్రం కూడా అధికారులకు ఇచ్చినప్పటికీనాపైచర్యలు తీసుకోవడం అన్యాయమన్నారు. ఇటీవల కాలంలో టినర్సాపురం గ్రామ పంచాయతీలో సచివాలయం పరిధిలోగల విలేజ్ హెల్త్ క్లినిక్ లో పనిజేస్తున్న యం. ఎల్.హీచ్.సి హెచ్.ఒ.బి.నాగ బాబు నాపై లైంగిక వేధింపులు తట్టుకోలేక మా అశ వర్కర్స్ లీడర్స్ కి చెప్పుకోవడం జరిగిందన్నారు. ఆ విషయాన్ని మండల వైద్యాధికారి వారి దృష్టికి తీమకెళ్లి సమస్యను పరిష్కరించమని అడగగా మండల వైద్యాధికారి మా సమస్యను వినకపోగా అతను అటువంటివాడు కాదు అని నాపై దురుసుగా ప్రవర్తించి నాకు ఇప్పుడు సమయం లేదు వెళ్ళిపోమ్మని మాట్లాడడం జరిగింది. ఆ వేధింపులు కారణంగా గత కొన్ని రోజులుగా మనోవేదన గురై ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రికి నా బంధువులు తీసుకెళ్లడం జరిగింది. అక్కడ వెళ్లిన తర్వాత సదరు పోలీస్ స్టేషన్ వారువచ్చి నా దగ్గర స్టేట్మెంట్ తీసుకుని ఎమ్మెల్సి నమోదు చేయడం జరిగింది. సదరు విషయంపై టి.నర్సాపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది.అప్పటినుంచి నాగబాబు రాజకీయ వేధింపులుకి నన్ను గురి చేయడంతో పాటు ఉద్యోగ విషయంలో పూర్తిస్థాయిలో సేవలు అందిస్తున్నప్పటికీ అందించలేదని కొంతమంది రాజకీయ నాయకులతో, అండదండలతో నాపై కక్షపూరతమైన రాజకీయ వేధింపులకు, లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని పేర్కొంది. అదేవిధంగా బుధవారం డిఎంహెచ్‌వో ఆఫీస్ కి మధ్యాహ్నం సమయంలో ఆశా కార్యకర్త ఒక ముగ్గురు వ్యక్తులను తీసుకుని రమ్మన్నారని ఆశ నోడల్ ఆఫీసర్గా ఉన్న హెచ్వి చెప్పగా కార్యాలయంకు వెళ్లడం జరిగింది. అక్కడికి వెళ్లిన అనంతరం బాధ చెప్పుకోగా డిఎంహెచ్ఓ మేడం ఎంక్వయిరీ రిపోర్టు సరిగ్గా అర్థం కావడం లేదు తర్వాత చూద్దాంలే అని సదరు ఆశా కార్యకర్త అయిన నన్ను వెళ్లిపోమని అన్నారు. అనంతరం టి నర్సాపురం చేరుకున్నాము. గురువారం ఉదయం నేను విధులలో ఉన్న పది గంటల సమయంలో ఫోన్ చేసి డి ఎంహెచ్ ఆఫీస్ నుంచి వెంకట్ అనే వారి ఫోన్ చేసి కాసగాని లక్ష్మీమంగను ఆమెను విదుల నుంచి మానేయమని చెప్పారని హాస్పిటల్ అధికారి చెప్పారని తెలిపారు. నాపై లైంగిక వేధింపులు చేస్తున్న నాగబాబుపై చర్యలు తీసుకోకుండా నాపై చర్యలు తీసుకోవటం. బాధాకరమన్నారు. గండిగూడెం గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు శేషు మాట్లాడుతూ ఆమె లక్ష్మీమంగ విధులు సక్రమంగా నిర్వహిస్తుందని ఇది రాజకీయ కుట్రని ఆమెను వెంటనే విధుల్లో తీసుకోవాలని కోరారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం సిబ్బందికి తాసిల్దార్ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు.

సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
శుక్రవారం,
27 సెప్టెంబర్ 2024


## ఫిష్ మార్కెట్లో స్ప్రే చేయించిన కమిషనర్



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** పురపాలక సంఘం పరిధిలోని 11 వ వార్డు నందు మండసత్యనారాయణ మూర్తి ఫిష్ మార్కెట్‌లో దుర్వాసన వస్తుంది అని స్థానికులు మున్సిపల్ కమిషనర్‌కి ఫిర్యాదు చేశారు.వెంటనే స్పందించిన కమిషనర్ ఎం అంజయ్య ఫిష్ మార్కెట్‌లో స్ప్రే చేయించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఉన్న ప్రతి వార్డులో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.పారిశుద్ధ్యం లోపిస్తే అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. దోమలు నిర్మూలన కోసం తగు చర్యలు తీసుకోవాలని శానిటరీ సిబ్బంది ఆదేశించారు. దోమలు నివారణకు ఆయిల్ బాల్స్,ఫాగింగ్ చెయాలి అన్నారు.ఈకార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, మాజీ వైస్ చైర్మన్ అధికారి అన్నంత రామారావు, 31వార్డు కౌన్సిల్ పాలూరి నర్శింహారావు, మునిసిపల్ సానిటరి ఇంస్పెక్టర్ ప్రసాద్,కిషోర్. సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మన పోలీస్ - మన రక్షణ : సిఐ



అగిరిపల్లి,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన అగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నూజివీడు సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో" మన పోలీస్‌బిమనరక్షణ అనే అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పాఠశాలలోని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అనేక సూచనలు,సలహాలు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎస్సైశుభశేకర్,ఎంఈఓ2 ఆనందకుమార్,పాఠశాల హెచ్‌ఎం పుష్ప లత,ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఆలోచనలు చేస్తే సక్సెస్ ఫుల్‌గా ఎదుగుతాం

**- బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డు గ్రహీత కొవ్వాసు రేణుక**





**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** సక్సెస్ ఫుల్ గా ఎదగాలంటే మనలో కొత్త ఆలోచనరావాలని బెస్ట్ మోటివేషన్ ట్రైనర్ అవార్డు గ్రహీత కొవ్వాసు రేణుకఅన్నారు.ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రైన్ ది ట్రైనర్ వర్క్ షాప్ హైదరాబాద్‌లోని మినర్వా గ్రాండ్ హొటల్ జరిగింది. నవభారత నిర్మాణానికి రాలెత్తి కూలీలం మేము అనే నినాదంతో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ మోటివేషన్ కోర్సు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కోర్సు వ్యక్తిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని బయటకి తీసుకువచ్చేందుకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల అంతర్వేదిగూడెం గ్రామంలో ఉన్న తనకు ఈ ట్రైనింగ్ ఎంతగానో ఉపయోగపడిందని వివరించారు.

ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ మోటివేషన్ కోర్సు ఇప్పటికీ170 బ్యాచిలు అన్నారు.ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో 60 మందికి గాను అందరికంటే బాగా పెర్ఫార్మన్స్ చేసినందుకు తనకు బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డును ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావుస్ఫూర్తి ఇంఛార్జి శ్యామ్ రాథోడ్, కేవీ ప్రదీప్ అవార్డుని అందుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. తనలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి ఉన్నతమైన వ్యక్తిగా తీర్చిదిద్దినట్లు స్పష్టం చేశారు. తనను తీర్చిదిద్దిన సూర్య ప్రకాష్‌కి ఈఅవార్డుని అంకితం చేస్తున్నట్లు చెప్పారు. మెంటర్స్‌రవికుమార్.శివకుమార్, లక్ష్మణ్ , వెంకటేష్, పరివిన్, హైమవతి, విష్వశ్రీలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు




కైకలూరు, మేజర్ న్యూస్, స్థానిక వై.వి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు డాక్టర్ హరిప్రసాద్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కె. సుజాత మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో పర్యాటక రంగానికి ఎంతో ప్రాధాన్యత ఉందని ఈ రంగంలో ఆర్థిక అభివృద్ధి సామాజిక సమతుల్యత సాధించవచ్చు అని అన్నారు. హరి ప్రసాద్ మాట్లాడుతూ 2024 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని శాంతి అని థీమ్ గా ప్రకటించిందని స్థానిక ఆర్థిక వ్యవస్థలు బలోపేతం చేయడానికి ఇది ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం డాక్టర్ బి వేదాంతం మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థల పరిసర ప్రాంతాల అభివృద్ధికి పర్యాటక రంగం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించిందని తెలిపారు.

## పర్యాటక శాఖ చైర్మన్‌ని కలిసిన బీసీ నాయకులు



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులు భర్తీ లో భాగంగా ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నూకసాని బాలాజీ ని నియమించడం పట్ల జిల్లా యాదవ సంఘం నాయకులు ఆయన కార్యాలయంలో గురువారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో కూరాకుల బుజ్జి, కాట్రు బాలకృష్ణ, మాగంటి మురళి, వున్నారు.

## సైబర్ క్రైమ్‌పై అవగాహన పెంచుకోవాలి

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వెంకటేశ్వరరావు**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** సెల్ ఫోన్‌కు దూరంగా ఉండి సైబర్ క్రైమ్ పై అవగాహన పెంపొందించుకోవాలని జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ నేరాల పట్ల వ్యక్తిగత భద్రత పట్ల అవగాహన కల్పించారు. సెల్ ఫోన్ కు దూరంగా ఉండి చదువు దృష్టిపై సారించి ఉన్నత స్థానానికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ నవీన్ కుమార్, లెక్చరర్స్ పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థిని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి




పాలకొల్లు,మేజర్ న్యూస్: లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఆగర్రు సచివాలయం హై స్కూల్ నందు బేటి బచావో బేటి పడావో,స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం, వ్యక్తిగత పరిశుభ్రత పై. విద్యార్థినులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం గ్రామ సర్పంచ్ సాక గంగరత్నం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి మహేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని క్రమశిక్షణతో మెలగాలనీ. ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తు. అపరిచిత వ్యక్తులకు దూరంగా ఉండాలని కోరారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్.మంగ పోషకాహారముపై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి ఆనంద్ బాబు స్వచ్ఛత హి సేవా కార్యక్రమం పై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ ఏ.ఎస్.ఐ సత్యనారాయణమూర్తి. మహిళా పోలీస్ మీరా. హెల్త్ సూపర్వైజర్ డి. కమల. హై స్కూల్ హెడ్మాస్టర్ గిరిబాబు మరియు స్కూల్ సిబ్బంది. హెల్త్ అసిస్టెంట్ లు మధు కుమార్. ప్రసాద్. యేసునాదం.ఎం ఎల్ హెచ్ పి రాజశ్రీ. ఏఎంఎం మరియమ్మ. డ్వాక్రా లీడర్ మంగాయమ్మ. ఆశా కార్యకర్తలు బేబీ సరోజినీ. లక్ష్మీ. నిర్మలా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రవాణా వాహనాల రిజిస్ట్రేషన్‌కు వెంటనే దరఖాస్తులు

**- టిప్పర్ల యజమానుల సంఘాలకు జిల్లా కలెక్టర్ ఆదేశం**



**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి టిప్పర్ల యజమానులతో సమావేశమై ఇసుక రవాణాకు వాహనాల రిజిస్ట్రేషన్స్ పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానంలో భాగంగా ఇంటికి ఇసుక డోర్ డెలివరీ చేసే టిప్పర్లు డిపాజిట్ చెల్లించడం, అఫిడవిట్ రూపంలో ఒప్పందం చేసుకోవడం వంటివి లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపు ఇవ్వడం జరిగిందన్నారు. నిబంధనల ప్రకారం ఇసుక రవాణా చేయాలని,టిప్పర్లకు జీపీఎస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఇసుక రవాణాకు వినియోగించే టిప్పర్ల రిజిస్ట్రేషన్‌కు వెంటనే దరఖాస్తు చేసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు.

ఇసుక రవాణాలో వినియోగదారులకు ఏ విధమైన ఇబ్బంది లేని విధంగా ఇసుక రవాణా వెంటనే చేపట్టాలని టిప్పర్ల యజమానులను జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓజె.ఉదయ భాస్కరరావు,ఆర్డీవో పి.ఉమామహే శ్వరరావు,జిల్లా గనులు, భూగర్భశాఖఅధికారిజి.జయ ప్రసాద్, టిప్పర్ల యజమానుల సంఘాలకు చెందిన రావూరి రాజా,బండారు సత్తిబాబు,కౌరు నాగరాజు,కోలా సత్యనారాయణ, బండారు శ్రీనివాస్, యాతం గణపతి, ముచ్చర్ల వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ,అనుబంధ రంగాల లబ్ధిదారులకు మెరుగైన ఉపాధి

**- సాంకేతికత,సౌర విద్యుత్ వినియోగాన్ని పరిశీలించాలి : జిల్లా కలెక్టర్**



**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలో ఉపాధి అవకాశాలు మెరుగుదలకు కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్మెంట్ అండ్ వాటర్, న్యూఢిల్లీ (సిఇఇడబ్ల్యూ) ప్రతినిధులు, డిఆర్‌డిఎ, వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య, పశుసంవర్ధక శాఖల అధికారులతోకన్వర్జెన్సీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ రంగాలలో సాంకేతికత, సౌర విద్యుత్ జోడించి ఆయా రంగాలలో ఉపాధి పొందుతున్న లబ్ధిదారులకు తక్కువ ఖర్చుతో,ఎక్కువ లాభాన్ని చేకూర్చే ఉపాధి అవకాశాలను జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాలన్నారు. వరి సాగు, డైరీ,డ్రై ఫిష్,కోకోవా వంటి వాటికి సాంకేతికతను, సౌర విద్యుత్ పరికరాలతో చేపట్టడానికి ప్రయోగాత్మకంగా పరిశోధనలను చేపట్టాలన్నారు.

పాడి రైతు పశువులకు దాణ, తౌడు, ఉలవలు వినియోగం ఖర్చును తగ్గించేందుకు, మొక్కజొన్న గింజలు ద్వారా సగటున ఐదు,ఆరు రోజుల్లో పశుగ్రాసాన్ని పెంచుకునే విధానాన్ని సిఇఇడబ్ల్యూ పరిచయం చేస్తుందన్నారు. తొలుత సిఇఇడబ్ల్యూ ప్రతినిధులు వ్యవసాయ, అనుబంధ రంగాల్లో సాంకేతికత, సౌర విద్యుత్ వినియోగించే అవకాశాలపై వివరించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్డీఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లావ్యవసాయశాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ అధికారి కె.మురళీకృష్ణ,ఉద్యానవన శాఖ అధికారి ఆర్.దేవానంద్ కుమార్, మత్స్యశాఖ అధికారి ఆర్ వి ఎస్ ప్రసాద్, జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి ఏ.నాగేంద్రప్రసాద్, న్యూఢిల్లీ సిఇఇడబ్ల్యూ సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రీతం యశస్వి, సైంటిస్ట్ మనీష్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో రూ.90 వేలు రికవరీ చేయాలి




**భీమడోలు,మేజర్‌న్యూస్ :**గతఆర్థిక సంవత్సరం భీమడోలు మండలంలో ఉపాధి హామీ పథకం కింద రూ.12.98 కోట్ల రూపాయల విలువగల 1589 పనులను చేపట్టగా, సామాజిక తనిఖీల సందర్భంగా సుమారు 90 వేల రూపాయలు రికవరీ చేయవలసి ఉంటుందని గుర్తించినట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎ.రాము తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ఉపాధి హామీ పథకం పిఓ.పద్మావతి దేవి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులుతో పాటు, ఉపాధి హామీ జిల్లా విజిలెన్స్ అధికారి విజయలక్ష్మి,మండల పరిషత్ అధ్యక్షులు కనమాల రామయ్య,, మాజీ జెడ్పిటిసి సభ్యులు కరణం పెద్దిరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు మాట్లాడుతూ, మండలంలో గత ఆర్థిక సంవత్సరం రూ.11.33 కోట్ల విలువ గల 1555 ఉపాధిహామీ పనులు జరిగాయన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.1.47 కోట్ల విలువ గల 30 పనులను చేపట్టారన్నారు. గ్రామీణ నీటి సరఫరా పథకం శాఖ ద్వారా రూ.15.61 లక్షల విలువ గల నాలుగు పనులు చేపట్టారని తెలిపారు. మండల పరిధిలోని 13 గ్రామపంచాయతీలో నిర్వహించిన సామాజిక తనిఖీలు సందర్భంగా సుమారు 90 వేల రూపాయల విలువ గల పనులు నిబంధనలకు అతిక్రమించే జరిగినట్లు గుర్తించి వాటి రికవరీకి ఆదేశించామన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ భీమడోలు ఎపిఓ.కె.పద్మ పాల్గొన్నారు.

## రాయల్ క్లబ్ జాతీయ అధ్యక్షునిగా డా.చినమిల్లి సత్యనారాయణ రావు



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** పట్టణము లోని శ్రీ గన్నాబత్తుల పెదతాత, తులసమ్మ తెలగ కళ్యాణ మండపంలో గురువారం అత్యంత ప్రతిష్టాత్మకమైన రాయల్ క్లబ్ జాతీయ కార్యవర్గ అధ్యక్షుని గా డా.చినమిల్లి సత్యనారాయణ రావు నియామకం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ జాతీయ స్థాయి అధ్యక్షుడు సుంకర కృష్ణ, ముఖ్యఅతిథిగా వంకా రవీంద్రనాథ్, మిరియాల వెంకటేశ్వరరావు, పెటేటి పుల్లయ్య, మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు,డా.సి హెచ్. సత్యనారాయణ మూర్తి, మాజీ ఎం.ఎల్.ఎ.బండారు మాధవ నాయుడు,కొవ్వలి యతిరాజ రామమోహన నాయుడు తదితరులు పాల్గొని వివిధ రంగాలలో సత్యనారాయణ రావు చేస్తున్న సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎన్.వి.వి.యస్. పాపారావు నాయుడు, డా. ముచ్చర్ల సంజయ్, నర్సాపూర్ రాయల్ క్లబ్ కార్యదర్శి పోలిశెట్టి గణేశ్వరావు, ట్రెజరర్ అందే వెంకటకృష్ణ, విచ్చేసి క్రొత్తగా నియామకం జరిగిన నర్సాపురంకు చెందిన ఆర్.వి.సుబ్బారావు సెక్రటరీగాను, జాతీయ స్థాయి కమిటీకి ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబెర్స్‌గా డా.అందే రామ సతీష్,అందే రంగారావు,యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్‌తో ప్రమాణస్వీ కారం చేయించారు.జి.వి.కే.రామారావు, పోలిశెట్టి రఘురామారావు, కానూరి స్వామినాయుడు,డా.ఎమ్. కోటేశ్వరరావు, కోటిపల్లి బ్రమ్మానందం,కటకంశెట్టి నారాయణరావు పాల్గొన్నారు.

# నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తాం

**- రామన్నగూడెంలో ఇది మంచి ప్రభుత్వంలో ఎమ్మెల్యే బొలిశెట్టి**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం నియోజవర్గ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని రాబోయే రోజుల్లో అభివృద్ధి పరుగులు పెట్టేస్తామని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని రామన్నగూడెంలో నిర్వహించిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాలన చేతకాని మాఫియాడాన్ చేతిలో ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని అప్పగించి రాష్ట్ర మూలాలు దెబ్బ తినే విధంగా రాష్ట్రం నిర్వీర్యం చేశారన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపార అనుభవంతో రాష్ట్రం సుభిక్షంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముందుగా గ్రామంలో 65 లక్షల రూపాయలతో నిర్మించనున్న రోడ్ల పనులకు భూమి పూజ నిర్వహించి, గ్రామంలోని జలజీవన్ పథకం ద్వారా 20 లక్షలతో పైపులైన్లను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు.ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహారం మహోత్సవంలో భాగంగా గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిమి రవికుమార్, సర్పంచ్ చింతా వెంకట్రావు, గ్రామ టిడిపి జనసేన అధ్యక్షులు రవితేజ, నాగరాజు,ఎంపీడీవో విశ్వనాథ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజాశ్రీనివాస్,కాళ్ళ గోపికృష్ణ,జనసేన నాయకులు పుల్లా బాబి,పాలూరు వెంకటేశ్వరరావు,పైబోయిన వెంకటరామయ్య,గుండుమోగుల సురేష్,మద్దాల మణికుమార్, అడ్డగర్ల సూరి, బయనపాలెపు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్లతో కూటమి నాయకుల భేటీ



**కైకలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్‌గా నియమితులైన కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, బందరు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ ను వారి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసి దుస్సాలువాతో సత్కరించి, పూలబొకెలతో శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ మీకు ఎటువంటి సమస్యలు ఉన్నా అందుబాటులో ఉంటానని, ఆర్టీసీని డెవలప్ మెంట్ చేసి అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా చేస్తానని, నన్ను నమ్మి ఈ పదవిని నాకు ఇచ్చినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోసిన పాపారావు గౌడ్, జక్కుల విజయ్ కుమార్, కట్ట వీర రాఘవులు, మోదుగు మోడీ లక్ష్మయ్య, కట్ట గోపి,పలు జిల్లాల నుండి ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మెడికల్ స్టూడెంట్ మిస్సింగ్‌పై స్పందించిన ఎంపీ



**ఏలూరు,మేజర్ న్యూస్:** గత ఆదివారం మారేడుమిల్లి అటవీ ప్రాంతం 'జలతరంగిణి' వాగు వరదలో కొట్టుకుపోయిన ఏలూరు ఆశ్రమ వైద్య కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థుల్లో ఇద్దరి మృతదేహాలు లభ్యంకాగా, మూడవ విద్యార్థి సిహెచ్. హరదీప్ ఆచూకి ఇప్పటి వరకు తెలియలేదు.

ఎన్డీఆర్ఎఫ్ మరియు ఎస్డిఆర్ఎఫ్ బృందాలు విస్తృతంగా గాలించి నీటిలో ఎక్కడా ఆచూకి దొరకలేదని తేల్చారు. దానిపై విద్యార్థి తల్లిదండ్రులు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ దృష్టికి సమస్యను తెచ్చి గల్లంతైన హరదీప్ ఆచూకీ కి సహకరించాలని కోరారు. తక్షణం స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అదనపు బలగాలను పంపించి సమీప అటవీ ప్రాంతంలో కూడా గాలింపు చర్యలు చేపట్టి, తల్లిదండ్రులకు అప్పగించాలని ఎస్పీని ఎంపీ కోరారు

## పరామర్శలు,సమీక్షలతో అప్పడా మాజీ వైస్ చైర్మన్ రఘురాం





పెండపాడు,మేజర్ న్యూస్ : తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలంలో మీనవల్లూరు, చింతపల్లి గ్రామాల్లోని నాయకులతో ప్రజలతో మమేకమై పలు అంశాలపై అప్పడా మాజీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం సమీక్షలు నిర్వహించారు. ప్రస్తుత రాజకీయాలు,పాలనా పరిస్థితులు, వందరోజుల పాలనపై వివిధ అంశాలపై విశ్లేషణ చేశారు. తగనంతరం వారందరికీ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని రానున్న కాలంలో అధికారం కైవసం చేసుకోవడం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని అప్పటివరకు కొంత సంయమనంతో మెలగాలని సూచించారు. ముందుగా చింతపల్లి శ్రీను తల్లి అకాల మరణానికి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వడ్డీ రఘురాం నాయుడుతోపాటు పెంటపాడు మండల నాయకులు అంజిరెడ్డి లింగమూర్తి జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు ఎంపీపీ పనుకుమాటి శేషులత సర్పంచ్ లక్ష్మణ్ రావు గాంధీ సుబ్బారావు సురేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి : 8 మంది అరెస్ట్



అగిరిపల్లి,మేజర్ న్యూస్: మండల పరిధి సీతారాంపురం గ్రామంలో గురువారం నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్ఐ శుభ శేఖర్కి రాబడిన సమాచారం మేరకు,ఎస్సై తన సిబ్బందితో పేకాట స్థావరంపై దాడి చేసి 8 మందిని అదుపులోనే తీసుకొని, రూ.17,700 లు ఏడు మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకుని న్నట్లు ఎస్ఐ తెలిపారు.ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అన్నారు.